నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 11 సంచిక: 444 | బుధవారం, 14 ఆగస్టు 2024 | పేజీలు - 6 వెల : 3/-




# భారీగా పెట్టుబడులు

## ముగిసిన సీఎం రేవంత్ విదేశీ పర్యటన..




వాస్తవ తెలంగాణ న్యూస్ : అమెరికా నుంచి తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా పలువురు పారిశ్రామికవేత్తలు, పరిశ్రమలను ఆకర్షించడంలో సక్సెస్ అయిన సీఎం రేవంత్‌రెడ్డి.. దక్షిణ కొరియాలోనూ దానిని కొనసాగించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను, ప్రభుత్వం సమకూరుస్తున్న సౌకర్యాలను అక్కడ జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం వివరించారు. చివరి రోజు దక్షిణ కొరియాలో పలువురు పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపారు సీఎం. కొరియా బ్యూటీ ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. శాంసంగ్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, జీఎస్ కల్టెక్స్, సెల్ ట్రయాన్ కంపెనీ ప్రతినిధులతోనూ సీఎం చర్చలు జరిపారు. హన్ రివర్ ప్రాజెక్టును సందర్శించి సియోల్ డిప్యూటీ మేయర్‌తో భేటీ అయ్యారు. శామ్‌సంగ్ హెల్త్ కేర్ యూనిట్‌తో సమావేశమై చర్చలు జరిపారు. అలాగే కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్‌రెడ్డి బృందం సందర్శించింది. కాల్‌టెక్స్ కంపెనీ ప్రతినిధులతో పెట్టుబడులపై చర్చలు జరిపింది. ఇప్పటికే వరంగల్ టెక్స్‌టైల్స్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ సానుకూలంగా స్పందించింది. దక్షిణ కొరియాకు చెందిన హ్యుందాయ్ మోటార్స్ రాష్ట్రంలో మెగా కార్ టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. భారత్‌లోని హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజనీరింగ్ ద్వారా ఒక మెగా టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన పెట్టుబడులు పెడతామని ఆ కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డి బృందానికి తెలిపారు. అలాగే కొరియాలో పలు కంపెనీలు, వివిధ వ్యాపార, వాణిజ్య సముదాయాల ప్రతినిధులతో చర్చలు జరిపారు. కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ చైర్మన్ కియాక్ సంగ్, వైస్ చైర్మన్ సొయాంగ్ జూ సహా 25 అగ్ర శ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. మరోవైపు అమెరికా పర్యటనలో రూ.31వేల 532 కోట్ల పెట్టుబడులను సాధించినట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

## వైద్య కళాశాలలు కీలక అడ్వైజరీని జారీ చేసిన జాతీయ మెడికల్ కమిషన్




వాస్తవ తెలంగాణ న్యూస్ :దేశవ్యాప్తంగా ఉన్న అన్ని వైద్య కళాశాలలకు జాతీయ మెడికల్ కమిషన్ మంగళవారం అడ్వైజరీని జారీ చేసింది. కోల్‌కతా వైద్య విద్యార్థిని హత్యాచార ఘటన నేపథ్యంలో మార్గదర్శకాలను జారీ చేసింది. తప్పనిసరిగా మార్గదర్శకాలను అమలు చేయాలంటూ.. అన్ని వైద్య కళాశాలల్లో సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్ధారించేందుకు ఈ అడ్వైజరీని జారీ చేసింది. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఆదేశాల మేరకు అడ్వైజరీని జారీ చేసింది. ఇటీవలి కాలంలో వైద్య కళాశాలల్లో వైద్యులపై హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.కళాశాల, ఆసుపత్రి ప్రాంగణంలో అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, రెసిడెంట్ డాక్టర్లతో సహా సిబ్బందికి సురక్షితమైన పని వాతావరణం కల్పించాలని సూచించింది. క్యాంపస్, రెసిడెన్షియల్ క్వార్టర్స్‌లోని ఓపీడీ, వార్డులు, క్యాజువాలిటీ, హాస్టళ్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో తగిన భద్రతా చర్యలు ఉండేలా చూడాలని చెప్పింది. అన్ని సున్నిత ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని చెప్పింది. ఓపీడీ, వార్డులు, క్యాజువాలిటీ, లేబర్ రూమ్, హాస్టల్స్, రెసిడెన్షియల్ క్వార్టర్స్, మెడికల్ కాలేజీ, హాస్పిటల్ ప్రాంగణంలో ఇతర బహిరంగ ప్రదేశాలలో భద్రతా సిబ్బందిని మోహరించాలని.. ఇందులో మహిళా సిబ్బంది ఉండేలా చూడాలని చెప్పింది. అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించింది. వైద్య విద్యార్థులపై హింసాత్మక సంఘటన జరిగిన వెంటనే కళాశాల యాజమాన్యం విచారణ చేసి.. పోలీసులతో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని చెప్పింది. సంఘటనకు సంబంధించిన వివరణాత్మక చర్యలకు సంబంధించిన నివేదికను సంఘటన జరిగిన 48 గంటల్లోగా ఎన్ఎంసీకి పంపాలని ఆదేశించింది. అంతకుముందు జేపీ నడ్డా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కోల్‌కతాలో మహిళా డాక్టర్ హత్య చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో నడ్డాకు ఐఎంఏ లాఖ రాసింది. ఈ సందర్భంగా పలు డిమాండ్లు ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకువచ్చింది.

## టీడీపీ అనూహ్య నిర్ణయం.



వాస్తవ తెలంగాణ న్యూస్ : విశాఖ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఉత్కంఠ రేపుతోంది. పోటీకి టీడీపీ దూరంగా ఉండటంతో బరిలో ఇద్దరే ఉన్నారు. వైసీపీ నుంచి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, స్వతంత్ర్య అభ్యర్థిగా షఫీ ఉల్లా నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ఇండిపెండెంట్ అభ్యర్థి కూడా తన నామినేషన్‌ను ఉపసంహరించుకుంటే బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. లేదంటే ఎన్నిక అనివార్యం కానుంది. మరోవైపు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నామినేషన్ల గడువు ముగిసింది. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. బుధవారం నామినేషన్లను పరిశీలించనున్నారు. ఈ నెల 30వ తేదీన ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. మరోవైపు ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పోటీచేయరాదని టీడీపీ నిర్ణయించింది. టీడీపీ కూటమి పక్షాల బలం పరిమితంగా ఉండడంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. జీవీఎంసీ కార్పొరేటర్లు, నర్సీపట్నం, యలమంచిలి మున్సిపల్ కౌన్సిలర్లు, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు ఇందులో ఓటర్లు. వీరిలో 60 శాతానికిపైగా వైసీపీ నుంచి గెలిచిన వారే ఉన్నారు. పోటీ పెడితే.. గెలిపిస్తామని కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు ముందుకు వచ్చినా.. అంత ప్రయాసపడి గెలవాల్సిన అవసరం లేదని నాయకత్వం భావించింది. ఒక ఎమ్మెల్సీ సీటు కోసం అంతమందిని ప్రత్యర్థి పార్టీ నుంచి సమీకరించాల్సిన అవసరం లేదని, హుందా రాజకీయాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. చంద్రబాబు నిర్ణయాన్ని కూటమి నేతలు కూడా ఆమోదించారు. స్వతంత్ర్య అభ్యర్థిగా షఫీ ఉల్లా నామినేషన్ ఉపసంహరించుకుంటారా? ఏకగ్రీవమా? లేక ఎన్నిక అనే ఉత్కంఠ నెలకొంది.

## తెలంగాణకు మూడురోజులు వర్ష సూచన




వాస్తవ తెలంగాణ న్యూస్ :తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి మోస్తరు వర్షాపాతం కురిసే నమోదయ్యే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమవారం నాటి ద్రోణి రాయలసీమ కొమొరిన్ ప్రాంతం వరకు విస్తరించి సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు పలుచోట్ల ఉరుములు, మెరుపులు.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తెలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, జయశంకర్, నల్గొండ, హైదరాబాద్ జీహెచ్ఎంసీలో వర్షం కురిసింది. అత్యధికంగా హైదరాబాద్ నగర పరిధిలోని ఖైరతాబాద్‌లో 8.3 సెంటీమీటర్ల వర్షాపాతం రికార్డయ్యింది.

## తెలంగాణ డీఎస్సీ అభ్యర్థులకు అలర్ట్.



తెలంగాణలో డీఎస్సీ పరీక్షకు హాజరైన అభ్యర్థులకు అలర్ట్. ఇటీవల నిర్వహించిన ఈ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీని విడుదల చేశారు. అధికారులు వెబ్‌సైట్‌లో ఈ ప్రాథమిక కీని విడుదల చేశారు. ప్రిలిమినరీ కీతోపాటు అభ్యర్థుల రెస్పాన్స్ సీట్లను అధికారులు ఆన్‌లైన్‌లో అభ్యర్థుల కోసం అందుబాటులో ఉంచారు. ప్రిలిమనరీ కీతో పాటు, అభ్యర్థుల రెస్పాన్స్ షీట్లను విడుదల చేశారు. ఈ ప్రాథమిక కీపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే అభ్యర్థులు ఆన్‌లైన్‌లో తెలియజేయాలని అధికారులు తెలిపారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం ఏవైనా మార్పులు ఉంటే తెలియజేస్తారు. ఇదిలా ఉంటే తెలంగాణలో 11,062 ఉపాధ్యాయుల పోస్టులకుగాను ప్రభుత్వం ఆన్‌లైన్ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. జులై 18వ తేదీన మొదలైన ఈ పరీక్ష దశలవారీగా ఆగస్టు 5వ తేదీన ముగిసిన విషయం తెలిసిందే. 11,062 పోస్టులకు మొత్తం 2,79,957 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 2,45,263 మంది హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 34,694 మంది పరీక్షలకు హాజరుకాలేదు. అత్యధికంగా సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు 92.10 శాతం హాజరయ్యారు. డీఎస్సీ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు టీజీపీఎస్సీ కమిషన్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా కీతోపాటు, రెస్పాన్స్ షీట్లను పొందొచ్చు.



# ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




కాప్రా, ఆగస్టు 13 ( వాస్తవ తెలంగాణ ):మల్లాపూర్ డివిజన్ కి చెందిన మచ్చ శ్రీనివాస్ కుమార్తె మచ్చ తన్మయి కామినేని అకాడమీ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఎల్ బి నగర్ లో ఎంబీబీఎస్ 3 వ సంవత్సరం చదువుతుంది.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బ్లర్ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 60,000/- రూపాయల చెక్కును డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఘర్ ఘర్ తిరంగా -హర్ ఘర్ తిరంగా నినాదాలతో దద్దరిల్లిన ఉప్పల్




**- బీజేవైఎం మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్చార్జి రేవల్లి రాజు ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ**



**ఉప్పల్, ఆగస్టు 13( వాస్తవ తెలంగాణ ):**స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ఉప్పల్ లో బిజెవైయం మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రేవల్లి రాజు ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ వి. టీ.కమాన్ నుంచి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు బిజెపి నాయకులు, యువకులు వందలాది మంది స్కూల్ విద్యార్థులతో జాతీయ జెండాలను చేతపట్టుకొని భరతమాత కి జై, వందేమాతరం, జై జై కిసాన్ అంటూ ర్యాలీ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు అందరూ తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని, భారత స్వాతంత్ర్య కోసం పోరాటం చేసిన ప్రాణాలు అర్పించిన ఫ్రీడం ఫైటర్స్ ను వారి త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ప్రతిఒక్కరూ గుర్తు చేసుకోవాలని నేడు భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ముందుకు వెళుతుందని అందుకు నిరంతరం శ్రమించే నాయకుడు మనకు ప్రధానిగా నరేంద్ర మోడీ ఉండడం మన అదృష్టం అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పరెడ్డి, కార్పొరేటర్లు చేతన హరీష్, బండారు శ్రీవాణి, బిజెపి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్,బిజెపి సీనియర్ నాయకులు గొరిగె కృష్ణ, షామీర్పేట్ ధర్మారెడ్డి,రావుల బాలకృష్ణ గౌడ్, బలవంత చారి, బిజెవైయం జిల్లా అధ్యక్షులు చల్లా ప్రభాకర్, సందీప్ యాదవ్ ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్, సీనియర్ నాయకులు మార్నేని ఫణిందర్,భరత్ రెడ్డి, తీగ విఠల్, గొరిగె వేంకటేష్, బిక్కుమల్ల సుధాకర్ గుప్తా, సమ్మయ్య,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రామరాజు యాదవ్,నామా శ్రవణ్, ఆకుల రిషికేష్, రావుల అఖిలేష్ గౌడ్, జశ్వంత్ రెడ్డి, గొరిగే శ్రీకాంత్, ఆడెపు రాము, గుండె పునేందర్,తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా సర్కిల్లో రిజర్వాయర్ ను ఉప్పల్- రామంతాపూర్ అండర్ డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపండి: పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, ఆగస్టు 13 (వాస్తవ తెలంగాణ ): కాప్రా సర్కిల్లోని పలు కాలనీలలో ఉన్న మంచి నీటి సమస్య పరిష్కారానికి రిజర్వాయరును ఏర్పాటు చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు.రామంతాపూర్ లోని రామిరెడ్డి నగర్ నుంచి ఉప్పల్ నల్లచెరువు వరకు వచ్చే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ట్రంక్ లైన్ సమస్యను పరిష్కరించాలన్నారు. హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుములం పరమేశ్వర్ రెడ్డి కలిసి నియోజకవర్గంలో మంచినీటి సమస్య పరిష్కారం, డ్రైనేజీలో పరిష్కారం కోసం వినతి పత్రం అందజేశారు. కాప్రా సర్కిల్ ఏఎస్ రావునగర్ డివిజన్లో పద్మశాలి టౌన్ షిప్ లోను మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా సాకేత్ ప్రాంతంలోని శ్రీయుగ కాలనీలో మంచినీటి సౌకర్యం లేదన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇక్కడ ప్రాంతాలలో మంచినీటి సమస్యలు పరిష్కరించేందుకు కావాల్సిన రిజర్వాయరును నిర్మించాలని కోరారు. మంచినీటి సమస్యతో పాటు డ్రైనేజీ సమస్యలను కూడా పరిష్కరించనున్నట్టుగా ఈ సందర్భంగా అశోక్ రెడ్డి గారు హామీ ఇచ్చారని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. త్వ-రలోనే నియోజకవర్గంలో పర్యటించి అన్ని సమస్యలను త్వరలోనే పరిశీలించినట్లుగా తెలిపారు. డ్రైనేజీ ట్రంక్ లైన్ సమస్య చాలా ఏళ్ళుగా ఉంది. దీంతో రాంరెడ్డి నగర్- ఉప్పల్ మార్గంలో ఉన్న కాలనీలు లక్ష్మీనారాయణ కాలనీ, దేవేందర్ నగర్ ఉప్పల్లోని రాజు నగర్ కాలనీ, సరస్వతి కాలనీలలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే.ఈ సమస్య పరిష్కారం కోసం సూపర్ సక్కర్ అనే యంత్రంతో ట్రంక్ లైన్ ను శుభ్రం చేయించనున్నట్టుగా ఎండి అశోక్ రెడ్డి హామీ ఇచ్చినట్టు పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.
కార్యక్రమంలో శ్రీయుగా కాలనీ, పద్మశాలి టౌన్ షిప్ సభ్యులు బుజ్జిబాబు, జీఎం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన శోభను సంతరించుకున్న కొల్చారం పిఎస్ భవనం

కొల్చారం,వాస్తవ తెలంగాణ న్యూస్: మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం లోని పోలీస్ స్టేషన్ భవనం నూతన శోభను సంతరించుకుంది. పాత భవనం కావడం, రంగులద్ది చాలా కాలం కావడంతో ఎండా వానకు పేలిపోయి కళావిహీనంగా మారింది. ఇటీవల ఎస్సైగా బదిలీపై వచ్చిన మహమ్మద్ గౌస్ ప్రత్యేక చొరవతో భవనానికి నూతన రంగులు అద్ది. పరిసరాలు శుభ్రం చేశారు. దీంతో భవనం నూతన కలను సంతరించుకుంది.



# నల్ల చెరువులో కబ్జాలను పూర్తిగా తొలగిస్తాం:హైడ్రా కమిషనర్ రంగనాథ్




ఉప్పల్, ఆగస్టు 13( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నల్లచెరువులో కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. చెరువు పర్యవేక్షణకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించటుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం కమిషనర్ రంగనాథ్ ను కలసి ఉప్పల్ నల్ల చెరువులో జరుగుతున్న కబ్జాల గురించి వివరించిన విషయం తెలిసిందే. దీంతో రంగనాథ్ మంగళవారం ఉప్పల్ లో ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న , పరమేశ్వర్ రెడ్డి వజ్రేష్ యాదవ్,ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి లతో కలిసి నల్లచెరువును పరిశీలించారు. నల్ల చెరువులో కబ్జాలను, ఆక్రమణలు పూర్తిగా తొలగించడంతో పాటు చెరువు పరిరక్షణ కోసం హైడ్రా పనిచేస్తుందని ఈ సందర్భంగా రంగనాథ్ గారు తెలిపారు. చెర-వులను, నాలాలను, ఇతర ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కబ్జాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మార్వో వాణి రెడ్డి, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనే-యులు, మున్సిపల్ ఈ.ఈ.ఎల్ నాగేందర్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్



సిబ్బంది, రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ లో అక్రమ కట్టడాలను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలి:ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి ఆంజనేయులు




ఉప్పల్, ఆగస్టు 13 (వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ భగాయత్ లేఅవుట్లు అక్రమ నిర్మాణాలను నిరోధించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి ఆంజనేయులు టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉప్పల్ భగాయత్ లో పాత అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడంతో పాటు, కొత్తగా అక్రమ నిర్మాణాలు జరగకుండా మూడు విభాగాలుగా విభజించి చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ నిర్మాణదారులకు విద్యుత్ మీటర్లు ఇవ్వకుండా విద్యుత్ శాఖ అధికారులకు లేఖ రాయాలని సూచించారు. కోర్టులో ఉన్న పెండింగ్ కేసుల గురించి సమీక్షించారు. ఉప్పల్ చిల్కానగర్ రోడ్డులో ఆక్రమణలు తొలగించాలని, అక్రమ నిర్మాణాలు జరగకుండా చూడాలన్నారు. రామంతపూర్ పెద్ద చెరువు చిన్న చెరువు ప్రాంతంలో అక్రమంగా నిర్మిస్తున్న వారికి విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ మీటర్లు పంపిణీ చేయకుండా అధికారులతో చర్చించాలని వాటిని అరికట్టేందుకు అవసరమైన కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప్పల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ ఎం ఎన్ వెంకటరమణ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సురేష్, చైన్ మెన్లు సిబ్బంది రాజు, లక్ష్మణ్, శ్రీనివాస్, విజయ్, రవి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి: హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్





హబ్సిగూడ, ఆగస్టు 13( వాస్తవ తెలంగాణ న్యూస్ ):హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ వెంకట్ రెడ్డి నగర్ లోని ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఫెవికాల్ చాంపియన్ క్లబ్ అధ్యక్షుడు చెల్లోజు ఎల్లాచారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వృక్షారోపణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మామిడి, దానిమ్మ, జామ, అల్లనేరేడు,పనస,పలురకాల పండ్ల మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పండ్ల మొక్కలు నాటిన ఫెవికాల్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. భావితరాల భవిష్యత్తు కోసం మొక్కలు నాటాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫెవికాల్ ప్రతినిధులు మారేపు రవిచారి, పోలాస కనకాచారి, కేతుజు రాఘవులు ,విశ్వనాధుల రామకృష్ణ ,వడ్ల శ్రీనివాస్, మారోజు శంకర్, తిప్పారం అనిల్ చారి,కట్కమోజు సతీష్,నిమ్మాని నరసింహ చారి , అజయ్ ఫిరోజ్,వెంకట్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం సాయికిరణ్ ,పీసరి శంకర్, ఆవుల సుధాకర్ ,ఎడమ నవీన్ రెడ్డి ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని వినతి: మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు




మల్లాపూర్, ఆగస్టు 13 ( వాస్తవ తెలంగాణ ):చర్లపల్లి రైలు మార్గంలోని మల్లాపూర్ డివిజన్ లో రైల్వేస్టే షన్ ఏర్పాటు చేయాలని దక్షిరాజు దక్షిణ మధ్య రైల్వే డిఎం కోఆర్డినేటర్ శ్రీనివాస్ మల్లాదిని కలిసి మాజీ కౌన్సి లర్ కేశవరం ఆంజనేయులు వినతిపత్రం అందించారు. చర్ల పల్లి టర్మినల్ కాబోతుండ టంతో ఈ ప్రాంతం రద్దీగా మారుతుందని, స్టేషన్ నిర్మా ణంతో ఎంఎంటీఎస్ సర్వీలకు హాల్ట్ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కేశవరం ఆంజనే-యులు మాట్లాడుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి కి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు ఈ విషయమై వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు.మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసే మల్లాపూర్, హెచ్ బి కాలనీ వాసులకు అనుకూలంగా ఉంటుందని ఈ సందర్భంగా వెల్లడించారు. సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్ మల్లాడి త్వరలో జరగబోయే జనరల్ బాడీ మీటింగ్లో ఈ అంశమే చర్చిస్తామని హామీ ఇచ్చినట్టు కేశవరు ఆంజనేయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శేఖర్ బాబు,సతీష్ గౌడ్, నరసింహ గౌడ్, మాజీ వార్డు సభ్యులు కేశవరం యాదగిరి చారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ముత్యాలమ్మ గుడి చేర్మేన్ బిజేపీ కి కేటాయించాలి

**-బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, సంఘటన మంత్రి లను కోరిన బిజెపి నాయకులు**



గూడూరు – వాస్తవ తెలంగాణ:గూడూరు నియోజకవర్గ పరిధిలోని చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామంలో వెలసియున్న శ్రీ శ్రీ ముత్యాలమ్మ ఆలయ చైర్మన్ ను బిజెపికి కేటాయించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పురందేశ్వరి, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ లను గూడూరు నియోజకవర్గ బిజెపి నాయకులు కోరారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ లను తిరుపతి పార్లమెంటు కోర్ కమిటీ సభ్యులు, తిరుపతి పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షులు, సీనియర్ బిజెపి నాయకులు దువ్వూరు గిరిధర్ రెడ్డి , బిజెపి గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీనియర్ బిజెపి నాయకులు పనబాక కోటేశ్వరరావు,బిజెపి సీనియర్ నాయకులు, గూడూరు నియోజకవర్గ మాజీ కన్వీనర్ పాదర్తి కోటా రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిశాలువాతో సత్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షురాలతో బిజెపి నాయకులు చర్చించారు. దువ్వూరు గిరి రెడ్డి ఆర్ఎస్ఎస్ లో ఉంటూ సంఘ భావాలను కలిగి జన సంఘ పార్టీలో ఉంటూ అనంతరం బిజెపి ఆవిర్భావం నుండి పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి అన్నారు.గిరిధర్ రెడ్డి కి కనుపూరు ముత్యాలమ్మ ట్రస్ట్ బోర్డు అధ్యక్షులుగా నియమించవలసినదిగా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ని కోరారు. బిజెపి నాయకుల వినతికి స్పందించిన రాష్ట్ర అధ్యక్షురాలు తప్పకుండా పరిశీలించి కూటమి ముఖ్యమంత్రి తో సంప్రదించి శ్రీ శ్రీ ముత్యాలమ్మ గుడి చేర్మేన్ గిరీధర్ రెడ్డి కీ ముత్యాల కృషి చేస్తామని హామీ ఇచ్చారాన్నారు.



# డీఎస్పీ ని కలిసిన శ్రీ తాళమ్మ దేవస్థానం చైర్మన్ శ్రీనివాసులు గౌడ్

గూడూరు, వాస్తవ తెలంగాణ: గూడూరు సబ్ డివిజన్ నూతన డిఎస్పీ వివి రమణ కుమార్ ను గూడూరు శ్రీశ్రీ తాళమ్మబిఆలయ చైర్మన్, తిరుపతి జిల్లా గౌడ్ సంఘం ఉపాధ్యక్షులు చిట్టెం శ్రీనివాసులు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం డిఎస్పీ కార్యాలయంలో నూతన డిఎస్పి ని కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్ట్ ల పై దాడులు, వేధింపుల నియంత్రణ జీ ఓ నెం : 84 ను అమలు చేయాలి

**- కోట జర్నలిస్ట్ జే ఏ సీ సదస్సులో జర్నలిస్ట్ ప్రతినిధుల డిమాండ్**





**- కోట ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆవిర్భావం**

**- నూతన కమిటీ కి జర్నలిస్ట్ జే ఏ సీ ఘన సత్కారం.**

**- ఐకమత్యం గా ఉందాం.. సంక్షేమం,హక్కులు సాధించుకుందాం గూడూరు డివిజన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మీజూరు మల్లిఖార్జున రావు,కన్వీనర్ జీ.బాబు మోహన్ దాస్ ల పిలుపు.**

కోట(వాస్తవ తెలంగాణ): గూడూరు డివిజన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జాయింట్ యాక్షన్ కమిటీ డివిజన్ స్థాయిలో విస్తృతం అవుతున్నది.అందులో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన కోట లో జే ఏ సీ సదస్సు నిర్వహించారు.జే ఏ సీ చైర్మన్ మీజూరు మల్లిఖార్జున రావు అధ్యక్షతన కోట లోని షాదీ మంజిల్ లో జరిగిన ఈ సదస్సు లో కోట లోని విలేఖరులు అధిక సంఖ్య లో హాజరై జే ఏ సీ లో భాగస్వామ్యులయ్యారు. కోట ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆవిర్భావం జరిగింది.అసోసియేషన్ కార్యవర్గం ను పలువురు సీనియర్ పాత్రికేయుల భాగస్వామ్యం తో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మీజూరు మల్లిఖార్జున రావు,కన్వీనర్ జీ.బాబు మోహన్ దాస్ లు మాట్లాడుతూ ఐకమత్యం గా ఉందాం.. సంక్షేమం,హక్కులు సాధించుకుందాం అని జర్నలిస్ట్ లకు పిలుపునిచ్చారు.విలువలతో కూడిన జర్నలిజం చేస్తూ నిజాయితీగా పనిచేసే జర్నలిస్ట్ లను ఇబ్బందులకు గురిచేస్తే జే ఏ సీ తక్షణమే స్పందిస్తుందన్నారు.జర్నలిస్ట్ లను వేదిస్తే న్యాయ పోరాటానికి సిద్ధం గా ఉంటామన్నారు.జర్నలిస్ట్ లకు ఇంటి నివేశ స్థలాలు,ప్రమాద భీమా సౌకర్యం,వృత్తి నైపుణ్యం,ప్రెస్ క్లబ్ లు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు షేక్ జమాలుల్లా,ఉడతా శరత్ యాదవ్ లు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల పై దాడులు,వేధింపుల నియంత్రణ జీ ఓ నెం : 84 ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.గత టీ డీ పీ ప్రభుత్వం లో అమలు చేసిన 84 జీ ఓను తిరిగి అమలు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే లా అన్ని జర్నలిస్ట్ సంఘాలు కార్యాచరణ చేపట్టాలని కోరారు.ఈ సదస్సులో జర్నలిస్ట్ లు కృపానిధి, మస్తానయ్య కోటయ్య, బాలసుబ్రమణ్యం, ప్రసాద్, మోహన్, మురళీ, రమణ, దాస రాజేష్, రాము, కిరణ్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలకు చేయూత

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట :రామన్నపేట మండలంలోని కక్కిరేణి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం



గ్రామ వాస్తవ్యులు నడిగోటి సతీష్ కుమార్ కార్పెట్లను,పాపని జయప్రకాష్ 3000 /- పిట్ట రవీందర్ రెడ్డి 2000/- రూపాయలు విరాళాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ఉపేందర్ కు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ పాఠశాల అభివృద్ధి కొరకు యువకుల తో పాటు గ్రామములో ఉన్న పెద్దలు అనేక రకాలుగా సహకరించడానికి ముందుకు రావడం అభినందనీయమని ఇలాగే అనేక కార్యక్రమాలు చేయుటకు దాతలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఏపీసి చైర్మన్ చిల్ల ప్రేమలత మురళీకృష్ణ , గ్రామ పెద్దలు పిట్ట రాంరెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు గణేష్ , గోపాల్ రెడ్డి , కృష్ణ , స్వర్ణలత వేముల సైదులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :



విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తార ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రత్న ప్రసాద్ అన్నారు. కళాశాలలో మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థి దశ నుండి విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకూడదు మత్తు అంటే రెండు మూడు రకాలుగా ఉంటుంది అందులో డ్రగ్స్ మరియు ఆల్కహాల్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు చాలా దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలు వాడే వారి గమనించి పోలీసు వారికి తెలియజేయాలని ఆయన సూచించారు గంజాయి డ్రగ్స్ వంటి ప్రమాదకరమైన మాదకద్రవ్యాలను దూరంగా ఉండాలని అలాంటి వ్యాపారస్తులు తెలిసినచో విద్యార్థులు కష్టపడి పోలీసులకు పట్టించే ప్రయత్నం చేయాలని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిస అయితే భవిష్యత్తు తరాలకు బాగుపడలని ఆయన తెలిపారు. ఈ అవగాహన సదస్సు వల్ల మత్తు పదార్థాలు వాడేవారు నేరాలు కూడా చేయగలిగే అవగాహన ఉంటుందని ఆయన తెలిపారు అలాంటప్పుడు వాటిని వాడడం మానుకోవాలని దూరంగా ఉండాలని తెలిపారు. అనంతరం మత్తు పదార్థాలు వాడమని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇడెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మెటీరియల్ అందజేత



వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట మండలంలోని వెల్లంకి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ తరుపున సంస్థ అధ్యక్షులు ఇడెం శ్రీనివాస్ సుమారుగా 150 మందికి ప్రతి ఒక్కరికి టై బెల్ట్ పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత చదువులు చదివి గ్రామానికి , మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీమతి ఇడెం రాధ, ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి , ఉపాధ్యాయులు సోమిరెడ్డి , భిక్షమయ్య ,వెంకటయ్య , సువర్ణ మరియు పాఠశాల చైర్మన్ పులగం సులోచన పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాస్థాయి రెడ్ రన్ 5 కె ఎయిడ్స్ పై క్విజ్








ఉప్పల్, ఆగస్టు 13( వాస్తవ తెలంగాణ ): అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రెడ్ రన్ 5 కె రన్ మరియు ఎయిడ్స్ క్విజ్ ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ ప్రారంభించగా ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమ అధికారి జె విశ్వనాథ్ కుమార్ నిర్వహించారు. ఎయిడ్స్ హెచ్ ఐ వి సంక్రమణ, వ్యాప్తి, నివారణ, నియంత్రణా విధానాలపై అందరికీ విస్తృత అవగాహన అవసరమని ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్ కోరారు. ఎయిడ్స్ రహిత సమాజానికి అందరూ పాటు పడాలని కోరారు. మేడ్చల్ మల్కాజిగిరి క్లస్టర్ కార్యక్రమ సమన్వయ కర్త ఎం.సంజీవ్ ఎయిడ్స్ అంతం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఎయిడ్స్ క్విజ్ కార్యక్రమాన్ని డాక్టర్ రవి ప్రసాద్ , డాక్టర్ జి.తిరుపతయ్య నిర్వహించారు. రెడ్ రన్ ని డాక్టర్ రాజశ్రీ, డా. సిహెచ్ సత్యనారాయణ, కె గీత గార్లు నిర్వహించారు. రెడ్ రన్ లో, ఎయిడ్స్ క్విజ్ విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దిశా సిబ్బంది సి. సరస్వతి, వి. చారి, డి. అశోక్ కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు .

# సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



ఆర్మూర్ ఆగస్టు 13, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి శ్రావణ్ :సీఎం సహాయ నిధి గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం పై ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఇవ్వడం జరిగింది అని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు , నందిపెట్ మండలంలో అన్ని గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలి ఆని ఇండ్లు కూడా పేదవారికి మాత్రమే ఇవ్వడం జరుగుతుంది అని రాజకీయ ఒత్తిళ్లు ఎంత చేసిన నిజాయితీగా లబ్ధిదారులకు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది అని ఎమ్మెల్యే గా ఒకే సారి నియోజకవర్గం వ్యాప్తంగా 2000 చెక్కులు సీఎం సహాయనిధి చెక్కులు ఇవ్వడం జరుగుతుంది అని కుల రాజకీయాలు గ్రామాల్లో ఉండకూడదు అని స్థానిక ఎన్నికల్లో ప్రజల్లో నిత్యము ఉండే నాయకుడిని ఎన్నుకోవాలి అని గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు అందించే బాధ్యత స్థానిక నాయకులది అని అందుకే సమర్ధ నాయకులను ఎన్నుకోవాలని అన్నారు హిందువులపై బంగ్లాదేశ్లో జరుగుతున్న దాడులకు నిరసనగా ఆగస్టు 14 రాత్రి 7గం"నియోజకవర్గ వ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే అన్నారు,అనంతరం మాజీ ఎంపీటీసీ నార్సగౌడ్ తల్లి ఇటీవల మృతి చెందడం తో వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు ఈ కార్యక్రమంలో బీజేపీ నందిపెట్ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, డొంకేశ్వర్ మండల అధ్యక్షుడు సురేందర్, బీజేపీ ఎంపీటీసీ లు కొండూరు రాజు,పెయింటర్ రాజు , లక్కంపల్లి చిన్నయ్య,సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు వెడల్పు పనులు త్వరగా పూర్తి చేయాలి

**యానాల దామోదర్ రెడ్డి**




వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట :రామన్నపేటలో రోడ్డు వెడల్పు పనులు త్వరగా పూర్తి కాకపోవడం వలన రాత్రి సమయంలో వాహనాలు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని దీని వలన ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే రోడ్డు పనులు పూర్తి చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు మంగళవారం స్థానిక రహదారి బంగ్లాలో సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ రామన్నపేట పాత నియోజకవర్గానికి తిరిగి నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని ధర్మారెడ్డి ఫిలాయి పెల్లి కాలువలను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని అదేవిధంగా రామన్నపేట ఏరియా హాస్పిటల్ ను 100 పడకల హాస్పిటల్ గా మార్చి అభివృద్ధి చేయాలని రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని కొద్దిమందికే తప్ప అనేకమందికి ఉచిత కరెంట్ గ్యాస్ సబ్సిడీ రాలేదని వెంటనే వచ్చే విధంగా తగిన చర్యలు చేపట్టాలన్నారు పట్టణ కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ బాగా లేక ప్రజల రోగాల బారీన పడే అవకాశాలు ఉన్నాయని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తగిన చర్య చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ నరసింహ. సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్. పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య. సీనియర్ నాయకులు ఉట్కూరి భగవంత. గంగాపురం వెంకటయ్య. బాలగోని మల్లయ్య.రచ్చ యాదగిరి. ఉట్కూరి కృష్ణ. జగన్నాథం. కళ్లెం రామచంద్రం. కళ్లెం యాదగిరి. చారి కాడ య్యా.చారి. గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అవయవాల దానం మరో నలుగురి జీవితాలలో వెలుగులు



వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన రాస అశోక్ (39) గత మూడు రోజుల క్రితం జరిగిరిన రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డేట్ అయి సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. అశోక్ మరణం ఊరికే పోకుండా మరో నలుగురి జీవితాలకి వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యుల అనుమతి, సహకారంతో మృతుడి అవయవాలు దానం చేసి మరొకరి కుటుంబాలలో వెలుగులు నింపడానికి ముందుకొచ్చారు. దుఃఖశోఖంలో ఉన్న కుటుంబం ముందుకు వచ్చి అవయవాల దానం కి సహకరించిన కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకిషన్ ప్రగాఢ సానుభూతి తెలిపి, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం హాస్పటల్ వారు అధికారిక లాంచనలాతో గౌరవ వందనం స్వీకరించి, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధర్ డైరీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి, డాక్టర్లు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన భాద్యతలు స్వీకరించిన

**పంచాయతీ కార్యదర్శి కు సన్మానించిన అంబేద్కర్ పూలే సేవ సమితి అధ్యక్షులు రాజు**



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 13 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండల పరిధిలోని మండలికి నూతన పంచాయతీ కార్యదర్శి భాధ్యతలు స్వీకరించిన రమేష్ కు మంగళవారం మానూర్ మండల అంబేద్కర్ పూలే సేవ సమితి అధ్యక్షులు రాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన విజయ్, కిరణ్, ప్రభాకర్, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ఆహ్వానం



వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట: రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో ఈనెల 19న రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామంలో నిర్వహించే శ్రీ భద్రావతి అమ్మవారి బోనాల మహెూత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కు మంగళవారం ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించినట్లు బావనారుషి పద్మశాలి సంఘం అధ్యక్షులు కొంగరి జానయ్య, రాష్ట్ర సీనియర్ నాయకులు పున్న రమేష్ స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ బోనాల మహెూత్సవానికి తప్పకుండా హాజరవుతున్నట్లు ఆయన హామీ ఇచ్చారని, ఎమ్మెల్యే తో పాటు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, కూడా హాజరవుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఐటీపాముల పెద్దులు, తాటి భిక్షపతి, గంజి నరసింహ, మిర్యాల శంకరయ్య, కార్యదర్శి అంకం మురళి, ఉపాధ్యక్షులు పున్న దామోదర్, రవ్వ సత్యనారాయణ, డైరెక్టర్ గంజి

# విజయ దండోరా ర్యాలీకి మల్కాజిగిరి నుంచి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :సుప్రీంకోర్టు ఉత్తర్వులతో ఎస్సీ వర్గీకరణ సాధించుకున్న సందర్భంగా ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ కు విజయోత్సవ ర్యాలీకి బయలుదేరిన మల్కాజిగిరి కే రామచందర్, ఎస్ నర్సింగ్ రావు,సిద్ది రాములు,శంకర్,ఆర్ నర్సింగ్, గణేష్, ఇస్తారి, బి స్వామి, రాజు,పరశురాలు,ఎం జె ఎఫ్ నాయకులు మనోహర్ తో పాటు పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్,ఎంఎస్, విహెచ్పిఎస్ నాయకులు కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఢిల్లీ కోట మీద వర్గీకరణలో జయకేతనం ఎగరవేసి హైదరాబాద్ గడ్డమీదికి అడుగుపెడుతున్న వీరుడిలా విజయం మోసుకు వస్తున్న మందకృష్ణ మాదిగకు స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున వెళుతున్నామని వర్గీకరణ ఎవరికి వ్యతిరేకం కాదని ఒక సామాజిక న్యాయం అన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి




వాస్తవ తెలంగాణ ప్రతినిధి నల్గొండ :చెడు వ్యసనాలకు యువత విద్యార్థులు దూరంగా ఉండాలని, డ్రగ్స్ లేని జిల్లాగా నల్లగొండ జిల్లాకు పేరు తీసుకురావడం కోసం కృషి చేయాలని నల్గొండ టూ టౌన్ ఎస్సై నాగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలన, మహిళల రక్షణ, సోషల్ మీడియా ప్రభావం అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లంమహేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య , జిల్లా ఆఫీస్ భేరర్స్ లక్ష్మణ్ నాయక్ బుడిగ వేంకటేష్, పావని, స్పందన, సంపత్, నవదీప్ కిరణ్ తదితరులు

# నిషేధిత గుట్కా ప్యాకెట్లను పట్టుకున్న పోలీసులు



వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట మండల కేంద్రంలో నిషేధిత గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నట్టు స్థానిక పోలీసులు మంగళవారం తెలిపారు. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన బిజ్జాల రాంబాబు తన సొంత మారుతి ఏకో వాహనంలోలో పదివేల విలువగల నిషేధిత గుట్కా ప్యాకెట్లను తరలిస్తుండగా వాహన తనిఖీలు పట్టుబడినట్లు ఎస్ఐ పి.మల్లయ్య తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు

# డాక్టర్ బిఆర్. అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు, జన్మదిన వేడుకలు

సదాశివపేట న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల%శీ% సూరారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు టి అశోక్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించ స్నేహితులతోకేక్ కట్ చేసి శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వై సంఘం అధ్యక్షులు ప్రవీన్టీ. టి శ్రీనివాస్, బి. శ్రీనివాస్, ధనరాజ్, బి.మంచేందర్ టి, రాజు, బి ప్రసాద్, టి.



ప్రశాంత్ టీ. నాగరాజు ఇలాంటి తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయండి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. ఆగస్టు 15 సంగారెడ్డి లోని స్వతంత్ర దినోత్సవం వేడుకలకు పరేడ్ మైదానంలో నిర్వహించే స్వతంత్ర దినోత్సవం వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అల్లూరు క్రాంతి ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పోలీసు గౌరవ వందన స్వీకరణ, బందోబస్తు ఏర్పాట్లు గౌరవ వందన, పోలీస్ శాఖ సూచించారు. పలు పాఠశాలల నుంచి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలకు సర్వం సిద్ధం చేయాలని అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి స్కూలు విద్యార్థులకు రూట్ మ్యాప్ తెలియజేయాలని ఆమె తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డివో కు తెలిపారు.




# త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని వినతి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో అదనం కలెక్టర్ చంద్రశేఖర్కు మంగళవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఉన్న భూములు తీసుకుంటే ఎలా బతకాలని ప్రశ్నించారు. భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే భూ నిర్వాసితులు వీధిన పడతారని ఆయన తెలిపారు. మార్కెట్ రేట్లు భూముల రేట్లు ఎక్కువగా ఉంటే గవర్నమెంట్ మాత్రం భూములకు తక్కువ నుంచి భూనిర్వాస్తులకు కట్టబెట్టే విధంగా వ్యవహరిస్తుందని ఆయన వివరించారు. అలాంటప్పుడు మార్కెట్ వేయాలి ప్రకారం భూమి నిర్వాసితులకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు. భూ నిర్వాసితులకు న్యాయం



జరిగే వరకూ మనోధైర్యంతో ఉండాలని ఆయన సూచించారు.

# క్లైమేట్ స్మార్ట్ గ్రీన్ క్యాంపస్ క్లబ్




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు : మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, వాతావరణ మార్పులకు ప్రతిస్పందనగా విద్యార్థుల్లో పర్యావరణ స్ఫూర్తిని పెంపొందించేందుకు "క్లైమేట్ స్మార్ట్ గ్రీన్ క్యాంపస్ క్లబ్" ను ప్రారంభించారు. ఈ క్లబ్ ప్రారంభోత్సవం శ్రీలత,వృక్షశాస్త్ర అధ్యాపకురాలి నేతృత్వంలో, కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్ సమక్షంలో జరిగింది. శ్రీలత, హైదరాబాదులోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, వాతావరణ మార్పులు, వాటి ప్రభావం, విద్యార్థులకు అవగాహన కల్పించడానికి తీసుకోవలసిన చర్యలపై సుదీర్ఘంగా అధ్యయనం చేశారు. ఈ క్లబ్ ముఖ్య లక్ష్యం వాతావరణ మార్పుల పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించడం మాత్రమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు అవసరమైన చర్యలను ప్రతిపాదించడం కూడా. ప్రకృతిలో జరిగిన అనేక మార్పులు, కాలుష్య కారణాలతో వాతావరణం తీవ్రంగా ప్రభావితవవుతోంది. ఈ ప్రభావాలు, అనేక ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఉదాహరణకు, అధిక ఉష్ణోగ్రతలు, అతివృష్టి, అనావృష్టి వంటి ఘటనలు అధికంగా నమోదవుతున్నాయి. క్లైమేట్ స్మార్ట్ గ్రీన్ క్యాంపస్ క్లబ్, ఈ మార్పులను అరికట్టడానికి విద్యార్థులను చైతన్యవంతులను చేయడమే కాకుండా, వారి సహకారంతో కళాశాల ప్రాంగణాన్ని పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుంది. ఈ సందర్భంగా, కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ మాట్లాడుతూ, ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొని, వాతావరణ మార్పులను అరికట్టడంలో విద్యార్థులు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీలత, వృక్షశాస్త్ర విభాగాధిపతి నాగేంద్రరావు, వైస్ ప్రిన్సిపల్ సింహారెడ్డి, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, విభాగాధిపతులు శ్రీ గణపతి,శరత్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, నరేందర్, వెంకటేశ్వర్లు, వామనమూర్తి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అనారోగ్యం పాలైన బాల రాజుకు బాల్య మిత్రుల చేయూత



భువనగిరి/ ఘట్కేసర్ వాస్తవ తెలంగాణ న్యూస్: ఇటీవల పెరాలసిస్ తో అనారోగ్యం పాలై మంచాన పడి నడవలేని దీనస్థితిలో ఉన్న గూడూరు కు చెందిన అంకర్ల బాలరాజుకు తోటి బాల్య మిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు అంకర్ల బాలరాజు కు బాల్యమిత్రులు. కలర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రూప్ లోని మిత్రుల విరాళాలు ద్వారా సేకరించి ₹ 20000/- రూపాయల నగదు, మరియు ఒకరు నెలకు సరిపోయే బియ్యము, కిరాణ వస్తువులను బాలరాజ్ ఇంటికి వెళ్లి కలర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ మిత్రులు అందజేశారు. విరాళాలు అందజేసిన మిత్రులకు బాలరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాస్తవ తెలంగాణ తెలుగు దినపత్రిక ఎడిటర్ మంద స్వామి దాస్ గుజ్జ శ్రీనివాస్, సాదునేని శ్రీనివాస్, నిలం పురుషోత్తం వెంకటేష్, ప్రభాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.



# ఫిష్ మార్కెట్ ను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు



కూకట్ పల్లి ఆగస్టు 13 (వాస్తవ తెలంగాణ ): కూకట్ పల్లి నియోజకవర్గం కె పి హెచ్ బి డివిజన్ లోని ఫిష్ మార్కెట్ ని మంగళవారం సందర్శించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్. ఫిష్ మార్కెట్ లో పలు సమస్యలపై జరుగుతున్న అవకతవకలను వివరాలు సేకరించారు 86 షాపులు ఉన్న లోపల నడిచేటివి 30 షాపులు మాత్రమే అవి కూడా సంబంధించిన గంగపుత్రులు కాకుండా పల్లె కార్లు మత్స్యకారులు కాకుండా వేరే కమినిటి వారు అసోసియేషన్ లో ఉండటం ముస్లిం కమ్మ కాపు వారు ఆ షాపులలో అలాట్మెంట్ పేర్లు ఉండటం గంగపుత్రులకు అన్యాయం జరుగుతుందినరు. ఒక క షాప్ 1500 నుంచి 2000 ఉండగా దానికి బినామీలుగా ఉన్న వారు 15.000 నుంచి 20,000 వేలు రెంట్ బాహాటంగా వసూలు చేస్తున్నారుని టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు ఫిష్ మార్కెట్ కు సంబంధించిన షాపు మొత్తాన్ని టిఫిన్ సెంటర్ కి 25.000వేలుకీ ఇచ్చారని వెంటనే అసోసియేషన్ రద్దు చేయాలని బినామీలుగా మత్సకారులు కాకుండా ఇతర కులాల వారిని తొలగించ్చాలని అధికారులకి తెలియజేశారు అర్హులైన గంగపుత్రులు ముదిరాజ్ ఉపాకుల లందరికి పేద బడుగు బలహీన వర్గానికి ఇక్కడ షాపులలో అవకాశం కల్పిస్తానని వారందరికీ బండి రమేష్ హామీచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ కూకట్ పల్లి అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి డివిజన్ ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం ఫణీంద్ర డివిజన్ ఉపాధ్యక్షులు దిండి అరవిందరేడ్డి రాజు ముదిరాజ్ మేకల మైకల్ లుంగీ రాజు రవి సంజీవ రావు పొడుగు అప్పారావు రంగా స్వామి గంధం రాజు కొప్పిశెట్టి దినేష్ సంతోష్ కొమ్ము బాబు బి బ్లాక్ రేష్మ సంధ్య డివిజన్ ప్రెసిడెంట్ రజిత జోజమ్మ యమున రాజ్యలక్ష్మి మాక్దుమ్ శివ చౌదరి బాబ్జి బచ్చుమల్లి వెంకటేశ్వర్ రావు గిరి అది బాబు పాల్గొన్నారు.

# చిన్నారికి దశరథ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



కోదాడ, వాస్తవ తెలంగాణ: కోదాడ మండలం కూచిపూడి గ్రామానికి చెందిన మాదాసు మహిమ నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 6 వ తరగతి చదువుతూ జారిపడగా బ్రెయిన్ సర్జరీ కావడంతో తల్లి బేబీ యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు ను సంప్రదించారు. దశరథ ఫౌండేషన్(మిర్యాలగూడ) అధ్యక్షులు ఎస్వీవీ ప్రసాద్,ప్రధాన కార్యదర్శి కె.సురేష్ కుమార్ లు స్పందించి దశరథ ఫౌండేషన్ గౌరవ సలహాదారు యస్ యస్ రావు ద్వారా మంగళవారం కోదాడ లోని తన గృహంలో 5000 ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా యస్ యస్ రావు మాట్లాడుతూ పాపకు భవిష్యత్ లో అండగా ఉంటామని అన్నారు.దాతలు 7893717479 లేదా 9440033633 లకు గూగుల్ పే కానీ ఫోన్ పే ద్వారా ఆర్థిక సాయం చెయ్యొచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి,కళావతి లు పాల్గొన్నారు.

# అనాథలు, యాచకులకు దుప్పట్ల పంపిణీ



కోదాడ, వాస్తవ తెలంగాణ: గమనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో మరియు పరిసర ప్రాంతాలలో భిక్షాటన చేస్తున్న యాచకులు వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి సంస్థ వ్యవస్థాపకురాలు అంకతి అనసూర్య ముఖ్యఅతిథిగా పాల్గొని భిక్షాటకులకు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం చలికాలం వర్షాకాలం. దోమల కాలం కాబట్టి దిక్కులేని అనాధలకు భిక్షాటకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారందరినీ ఆదుకునేందుకు దాతలు ముందుకు వచ్చి వారికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు తమ సంస్థ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించి అనాధలను వృద్ధులను భిక్షాటకులను ఆదుకుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలోన వౌస్ స్వచ్ఛంద పేరు సేవా సంస్థ వ్యవస్థాపకులు సంజీవరాజు ,ఈశ్వరమ్మ, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఇంటర్నేషనల్ యూత్ డే




కోదాడ, వాస్తవ తెలంగాణ: కోదాడ నయా నగర్ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో ఇంటర్నేషనల్ యూత్ డే ను ఘనంగా నిర్వహించారు. యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు బానిసలు కాకుండా దైవభక్తిలో కొనసాగాలని తల్లిదండ్రులకు లోబడి గురువుల చెప్పిన పాఠాలను అభ్యసించి పుట్టిన ఊరికి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, యువత ఉన్నతమైన చదువులు అభ్యసించి మంచి పేరు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యురాలు శ్రీమతి ఒంటపాక జానకి ఏసయ్య యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రాజేష్ కోర్ కమిటీ కోఆర్డినేటర్ ఎం సుందర్రావు పట్టణ అధ్యక్షులు ప్రభుదాస్ మోజెస్ కోటేశ్వరి సునీత కవిత తదితరులు పాల్గొన్నారు

# జాతీయ పతాకాన్ని ఎగురవేసే ప్రతి ఒక్కరికి నా యొక్క విజ్ఞప్తి



చౌటుప్పల వాస్తవ తెలంగాణ :ఆగస్టు 15 గురువారం రోజున స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం జాతీయ పతాకాన్ని ఎగరవేసే అధికారులకు, రాజకీయ నాయకులకు , విద్యాసంస్థలు, యూనియన్ అధ్యక్షులకు జాతీయ పతాకానికి ఉండవలసిన నియమాలు పాటించాలని బొంగుకు కాషాయం , తెలుపు ,ఆకుపచ్చ , రంగులు వేయాలని లేదా రంగుల పేపర్స్ అంటించాలని జాతీయ జెండా ముందు గాంధీజీ , అంబేద్కర్ చిత్ర పటాలు ఏర్పాటు చేయాలని ఎటువంటి పొరపాటు జరగకుండా చూసుకోవాలని మన దేశభక్తిని చాటి చెప్పాలని సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ ప్రతి ఒక్కరికి పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను

# మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ పూలమాలతో సన్మానం చేసిన-దండు నరేష్




వాస్తవ తెలంగాణ న్యూస్ : సుప్రీం కోర్ట్ లో వర్గీకరణ తీర్పును అమలు చేపించి తెలంగాణ గడ్డ మీద అడుగు పెట్టిన సందర్భంగా మాదిగల ఆకాంక్ష కోరిక వర్గీకరణ ఆ యొక్క తీరుపు కొరకు మాదిగల అభివృద్ధి కొరకు 30 సంవత్సరలు ఎన్నో పోరాటం చేసిన అన్న మంద కృష్ణ మాదిగ గారు ఈ పోరాటం లో విజయం సాదించిన సందర్భంగా పూలమాలతో సన్మానం చేసిన దండు నరేష్

# బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో భారీ ర్యాలీ



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:మంగళవారం రోజు స్థానిక మున్సిపల్ ఆఫీస్ జంక్షన్ వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి ఆదేశాల మేరకు "హర్ గర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ జంక్షన్ వద్ద నుండి రాజేష్ టాకీస్ ప్రధాన చౌరస్తా వరకు జాతీయ జెండాలతో భారత్ మాతాకీ జై వందేమాతరం అను నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులకు జాతీయ జెండాను పంపిణీ చేసి ప్రతి ఇంటి ఇంటికి జాతీయ జెండాను పెట్టాలని వారిని కోరారు అనంతరం వారు మాట్లాడుతూ, స్వాతంత్ర్యానికి జరిపిన ప్రయాణం చాలా సుదీర్ఘమైనది మరియు కఠినమైనది, ఒక స్వతంత్ర భారతాన్ని కలగన్న ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల పట్టుదలతో ఒక్క తాటి మీదకి వచ్చి, మహాత్మ గాంధీ యొక్క హింసారహిత నిరసన నుండి భగత్ సింగ్ యొక్క నిప్పు కనికలు చిందే తిరుగుబాటు వరకు, ప్రతి ఒక్కరు దేశ కాంక్ష స్ఫూర్తికి తోడ్పడారు. అణిచివేతను ఎదిరించిన వారి కథలు, దశాబ్దాల తరువాత కూడా, మన కళ్లలో కన్నీళ్లు తెప్పిస్తాయి. భావితరాలు స్వేచ్ఛ గాలి పీల్చేందుకు, ప్రాణాలు సైతం అర్పించేందుకు సిద్ధంగా ఉన్న యువకులు, యువతుల జ్ఞాపకాలు మనల్ని ఉద్వేగభరితులుగా మారుస్తాయి.స్వాతంత్ర్య దినోత్సవం కృతజ్ఞతా భావాన్ని కూడా మేల్కొలుపుతుంది. మన స్వేచ్ఛను పొందేందుకు తమ ప్రాణాలను అర్పించిన వారికి మనం ఎప్పటికీ రుణపడి ఉన్నాం. వారి ప్రయాసల ఫలితాలు చూడకుండా, తమ అందరిదీ ప్రాముఖ్యం తక్కువ కాకపోయినా, చరిత్ర పుస్తకాలలో వారి పేర్లు లేకపోవచ్చు. వారి త్యాగాలు, వారికీ సరైన గౌరవం ఇవ్వాలని, భారతదేశాన్ని మెరుగుపరచడంలో మన బాధ్యతను గుర్తు చేస్తాయి. స్వాతంత్ర్య దినోత్సవం అంటే, కేవలం గతాన్ని స్మరించడం మాత్రమే కాదు, భవిష్యత్తును నిర్మించడం. మనం స్వేచ్ఛలో బతకడానికి ఇచ్చిన స్వతంత్ర స్వేచ్ఛను మన తర్వాతి తరాలకు సంరక్షించేందుకు, సంరక్షించే బాధ్యత గురించి గుర్తుచేసే భావోద్వేగపూరిత అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హన్మంతు గౌడ్, చెన్నూరి అసెంబ్లీ ప్రబారి క్యాతం వెంకటరమణ, కోమల మహేష్,అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ మరియు మండల అధ్యక్షులు కొడూరి రమేష్, జనగామ భూమయ్య,గోపగాని నవీన్ గౌడ్,మిట్టపల్లి సతీష్, బానాల స్వామి, మామిడాల శ్రీనివాస్ నాయకులు మచ్చ విశ్వాస్, తడగొండ నరసయ్య, పిడుగు క్రిష్ణ, పంగ రవి, మామిడి వీరేశం, కోమ్మ స్వామి, మేరుగు శ్రీనివాస్, అందె రాజ్ కుమార్, ఐత పవన్, ఈదునూరి చిరంజీవి, సిలివేరు అంజి, పల్లికొండ నర్సింగ్, పూర్ణచందర్, జక్కుల ప్రవీణ్, ఆకాశ్ గౌడ్, బియ్యాల మహేందర్, బొడ్డుపల్లి రంజిత్, బుంగ మహేష్, దాసరి ఉషాల్, నాగేంద్రబాబు, గంగరాజు, శ్రీను, శంకర్, మొగిలి, పద్మ, అపర్ణ, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాలరీస్ షెడ్యూల్డ్ క్యాస్ట్ అండ్ షెడ్యూల్ ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం.



రామగుండం, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు: సింగరేణి కాలరీస్ షెడ్యూల్డ్ క్యాస్ట్ అండ్ షెడ్యూల్ ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్టర్ నెంబర్ 1630/1982 ఆర్జీవన్ ఉపాధ్యక్షులు జనగామ నరసయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా గంగారపు లింగమూర్తి ఘనంగా వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సన్మానించడం జరిగింది. ప్రధాన కార్యదర్శి లింగమూర్తి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సింగరేణి సంస్థ అభివృద్ధి పథంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. %=ా=% ను ఇంప్లిమెంటేషన్ చేయడంలో కార్మికుల ప్రమోషన్ విషయంలో కార్మికులకు రావాల్సిన హక్కుల విషయంలో అలాగే అధికారుల నుండి కార్మికుల వరకు సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లి మన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారుఅదేవిధంగా సంస్థ ఇచ్చే సూచనలు పాటిస్తూ అభివృద్ధి పథంలో సింగరేణిని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తూ అలాగే కార్మిక హక్కులను సాధించడంలో తన వంతు పాత్ర పోషిస్తానని తెలియజేస్తూ, నన్ను ఇంత ఘనంగా సన్మానించిన నా కార్మిక సోదరులందరికీ పేరుపేరునా కృతాభివందనాల తెలియజేస్తూ, మీ సేవలో సదా ఉంటానని ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఆరెపల్లి రామచందర్, ఆర్జీవన్ ఉపాధ్యక్షులు జనగామ నరసయ్య, కార్యదర్శి బడికల కృష్ణ, ఆకునూరు రాజశేఖర్, వడ్డేపల్లి తిరుపతి, దుర్గం శంకర్, పి రాయలింగ్, రంగస్వామి ఈదునూరి శ్రీనివాస్, సట్టు ఉదయ్ కిరణ్, దాట్ల ఉమెందర్, సురేష్ బాబు, ఉప్పులేటి తిరుపతి, తిప్పారపు రాజు, ఆర్జీవన్ ఏరియా అన్ని గనుల మరియు డిపార్ట్మెంట్ల నుండి అందరు పీట్ సెక్రటరీలు, మరియు ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

# జాతీయ పథకాన్ని అందించిన తపాల శాఖ అధికారులు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. హర్గర్ తీరంగా కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు సంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను తపాలా శాఖ అధికారులు మంగళవారం అందజేశారు. ఈనెల తొమ్మిదవ తేదీన ప్రారంభమైన కార్యక్రమాలు 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యేకు తపాల శాఖ సూపరిండెంట్ మురళి కుమార్ వివరించారు. తపాల శాఖలో ఉన్నటువంటి సేవలు మరి ఏ శాఖలోనూ లేవని ఆయన వివరించారు. పుట్టిన వయసు నుంచి 60 సంవత్సరాల వరకు బీమా ఉంటుందని అత్యధిక వడ్డీతో పాటు సిక్స్ డిపాజిట్లు అన్ని విధాల ప్రజలకు మేలు రకమైన సేవలు తపాల శాఖలో ఉన్నాయని ఆయన తెలిపారు. ఆర్ సి పురం సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ సావిత్రి. అసిస్టెంట్ సూపరిండెంట్ స్వాగతి పాల్గొన్నారు.

# మాజీ సైనికుల చేతుల మీదుగా హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ల పంపిణి



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ పెద్దపల్లి జిల్లా,ప్రతినిధి రాజు:మాజీ సైనికుల సంక్షేమ సంఘం బిజెపి నిర్వహించే "హర్ గర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా మాజీ సైనికుల చేతుల మీదుగా జాతీయ జెండా ల పంపిణి ఈరోజు స్థానిక మున్సిపల్ ఆఫీస్ జంక్షన్ వద్ద నుండి రాజేష్ టాకీస్ ప్రధాన చౌరస్తా వరకు బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి "హర్ గర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా మాజీ సైనికుల చేతుల మీదుగా జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగింది అనంతరం ఈ ర్యాలీలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం నాయకులు ఈ ర్యాలీలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు జాతీయ జెండాలను పంపిణీ చేసి ప్రతి ఇంటిపై జాతీయ జెండాను పెట్టాలని మాజీ సైనికులు కోరారు అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ సైనికుల సంక్షేమ సంఘం. పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఎస్ గంగరాజు. ఈ శ్రీనివాస్. ఎన్ శంకర్. బి పోచన్న. రాధాకృష్ణ. అ. మొగిలి. వై హరినాథ్ రెడ్డి. బి మహేందర్. శ్రీ పాల్. రాజన్న.. మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై బెల్టులు అందజేత



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి మండలంలోని కల్పగూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు నారాయణ మంగళవారం ఉచితంగా టై బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు మంచి పద్ధతులు నేర్పుతూ క్రమశిక్షణతో పాఠ్యాంశాలను నేర్పిస్తున్నారని నారాయణ తెలిపారు. అలాగే విద్యార్థులకు క్రీడలు మరియు యోగాసనాలు నేర్పిస్తామని ఆయన తెలిపారు, విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి క్రీడలు దూదపడతాయని అలాంటప్పుడు విద్యార్థులు చదువుకు శ్రద్ధ చూపి ముందుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర బైక్ దొంగలను పట్టుకున్న చేగుంట పోలీస్‌లు





చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్: మెదక్ జిల్లా చేగుంట పోలీస్ లు, నేడు అంతర్ రాష్ట్ర బైక్ దొంగలను చేగుంట ,ఎస్ఐ బాలరాజు ,తన సిబ్బంది తో కలిసి మసాయి పేట్ గ్రామ శివారులో, శేరి పంజాబీ ధాబా దగ్గర రోడ్డు పై వాహనాలు, తనకి చేస్తుండగా మోతి జనార్దన్ (21) మసాయి పేట్ నివాసి, అతను తన బైక్ పై %ఖు 15జుదీ%0298,మసాయి పేట్ నుండి చేగుంట కు వెల్లుచుండగా తనిఖీ చేస్తుండగా, అతన్ని పట్టుకొని విచారించగా తాను జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలని ,ఆలోచనతో బైక్ దొంగతనాలు అలవాటు పడినట్లు ,పోలీసులు తన విచారణలో తెలిపారు, ఈ కార్యక్రమంలో మెదక్ ఎస్ పి, ఉదయ్ కుమార్,తూప్రాన్ డి ఎస్ పి, వెంకట్ రెడ్డి, రామాయంపేట సి ఐ వెంకట్ రాజా గౌడ్, చేగుంట ఎస్ ఐ బాలరాజు, హెడ్ కానిస్టేబుల్ సత్యయ, కానిస్టేబుల్ వెంకటేష్, జీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సంవత్సరం తప్పనిసరిగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలి: చేవెళ్ల డిప్యూటీ డిఎంహెచ్ఓ దామోదర్



శంకర్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ : శైలిలో మార్పులు చేసుకుని ప్రతి సంవత్సరం తప్పనిసరిగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని చేవెళ్ల డిప్యూటీ డిఎంహెచ్ ఓ డా. దామోదర్ అన్నారు. శంకర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇండియన్ క్యాన్సర్ సొసైటీ మంగళవారం క్యాన్సర్ స్క్రీనింగ్ మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. డిప్యూటీ డిఎంహెచ్ ఓ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపులో మండలంలోని 135 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ ఓ మాట్లాడుతూ 35 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ప్రతి సంవత్సరం క్యాన్సర్ పరిచయం చేసుకోవాలని సూచించారు. గుట్కాలు ధూమపానాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం మరియు క్యాన్సర్ సొసైటీ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నోటి క్యాన్సర్ లక్షణాలు ఉన్న 21 మందిని గుర్తించడం జరిగిందని, రొమ్ము లక్షణాలు ఉన్నవారు ఒకరు ఉన్నారని తెలిపారు. లక్షణాలు ఉన్న వారిని గుర్తించి క్యాన్సర్ ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగిందని డిఎంహెచ్ఓ పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చినట్లు డిప్యూటీ డిఎంహెచ్ ఓ తెలిపారు. కార్యక్రమంలో ఎన్ సిడి ప్రాజెక్టు ఆఫీసర్ రాకేష్, డా. రేవతి, సి హెచ్ ఓ సంతోష, డా. అనూష, ప్రశాంతి, ప్రియ సింగ్, రఘు, శోభ, సిబ్బంది మన్సూర్, సుదర్శన్ రెడ్డి, పితాంబర గౌడ్ ఉన్నారు.

# మెదక్ నియోజకవర్గ ప్రజలకు ఆపద వస్తే అండగా ఉంటా

**మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు :మెదక్ నియోజకవర్గంలోని డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సుడిగాలి పర్యటనలో భాగంగా మెదక్ పట్టణంలోని 18 వ వార్డు గాంధీనగర్ కు చెందిన టేకి దుర్గమ్మ గుడిసె ప్రమాదవశాత్తు శనివారం రాత్రి షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన విషయం తెలుసుకొని మంగళవారం మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి. దుర్గమ్మ కు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నా నియోజకవర్గ ప్రజలకు అన్ని వేళలో అండగా ఉంటానని, ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని మా మైనంపల్లి సోషల్ సర్వీస్ ద్వారా ప్రతి ఒక్కరికి ఏ ఆపద వచ్చిన సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలను తన గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని తెలిపారు. ఎమ్మెల్యేకు జాతీయ పథకాన్ని అందించిన తపాలా శాఖ అధికారులు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మెదక్ ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావుకు జాతీయ జెండాను తపాలా శాఖ అధికారులు మంగళవారం అందజేశారు. ఈనెల 9 వ తేదీన ప్రారంభమైన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఈనెల 15 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తపాలా శాఖ సూపరిండెంట్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ యొక్క ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయవలసింది గా తెలిపారు. ఈ దేశం నాది అనే భావన రావాలని ఉద్దేశంతో ప్రతి ఇంటి మీద ఆగస్టు 15 నాడు జాతీయ జెండా ఎగరవేయాలని కోరారు. మన భారతదేశపు చరిత్ర, సంస్కృతి,సాంప్రదాయాన్ని ప్రతి ఒక్కరికి తెలిసేలా ప్రతి ఒక్కరి ఇంటి పైన జాతీయ జెండాను ఎగరవేసి ఒక పండగలాగా జరుపుకోవాలని తెలిపారు.

# స్వతంత్ర సమరయోధుడు కీర్తిశేషులు కోవూరి మొగులయ్యగౌడ్ సతీమణి కోవూరి మణెమ్మ ఘనంగా సన్మానించిన-స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సదాశివపేట బ్రాంచ్ మేనేజర్.



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో స్వతంత్ర సమరయోధుడు కీర్తిశేషులు కోవూరి మొగులయ్య గౌడ్ సతీమణి కోవూరి మణెమ్మ కి ఫ్రీడమ్ ఫైటర్ పెన్షన్ సెల్ ఉత్తర్వుల మేరకు సదాశివపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో, పండ్లతో సదాశివపేట బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ గౌరవించి సన్మానించారు. ఈ సందర్భంలో స్వతంత్ర సమరయోధుడు కుటుంబాన్ని 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పునస్కరించుకొని గౌరవించి సన్మానించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సదాశివపేట బ్రాంచ్ మేనేజర్ , తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మరియు స్వాతంత్ర సమరయోధుడి ఆశయాల కోసం నిరంతరం కృషి చేస్తూ పని చేస్తున్న, నాయకులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, అదేవిధంగా సంపూర్ణ మద్దతు తెలిపిన సదాశివపేట పట్టణ ప్రజా ప్రతినిధులకు ప్రత్యేకంగా ఆగస్టు15వ తేదీన జరుపుకొనబోయే 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు ముందుగా తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ ప్రజలకు ముందు ముందుగా మంచి రోజులు వస్తాయని తెలియజేస్తూ ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగలయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే విధంగా నిరంతరం పనిచేస్తుందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో అడ్వకేట్ వై భగవంతరావుగౌడ్, శివకుమార్,చాకలి లక్ష్మయ్య, యాదమ్మ మరియు సదాశివపేట బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో క్రైమ్ రేట్ తగ్గింది డిజిపి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. రాష్ట్రవ్యాప్తంగా క్రైమ్ రేట్ తగ్గిందని బిజెపి జితేందర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాదకద్రవ్యాల కట్టడిలో జిల్లా పోలీసులు బాగా పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లాలో సైబర్ క్రైమ్ జరగకుండా పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో మాదకద్ర వేల కట్టడిలో సంగారెడ్డి జిల్లా పోలీసుల కట్టడి బాగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా వివిధ ప్రాంతాలు తిరిగి గంజాయి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలను నిఘాలో పెట్టి పోలీసు కట్టడిలో ఉండాలని వారు వివరించారు. అలాగే సైబర్ క్రైమ్ జరగకుండా అదుపులో ఉంచుకోవాలని ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. సైబర్ క్రైమ్ నేరాలు పెరిగిపోవడంతో రాష్ట్రంలో కొంచెం మెరుగ్గా తగ్గిందని బిజెపి తెలిపారు. పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు సమావేశంలో మల్టీ జోన్ ఐజి సత్యనారాయణ, ఎస్పి రూపేష్ పాల్గొన్నారు

# ఆదరించి గెలిపించండి ఎల్లవవేలల అందుబాటులో ఉంటాను మోతుకుపల్లి మహిపాల్



శంకరపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: కాంగ్రెస్ పార్టీ యూత్ ఎన్నికలలో శంకరపల్లి మండల పరిది కొండకల్ గ్రామానికి చెందిన మోతుకుపల్లి మహిపాల్ యాదవ్ చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్నట్లు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ొ% చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా తనని ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలందరికి అందుబాటులో ఉండి పార్టీ కోసం కృషి చేస్తానన్నారు. ఈ ఓటింగ్ ప్రక్రియ ఆన్లైన్ ద్వారా ఈ నెల 14 వ తేదీ నుండి సెప్టెంబర్ 14 వరకు జరుగుతుందని తెలియజేశారు. ప్రజలు తనని గెలిపిస్తే ఎల్లవేళల ప్రజల సమస్యలను తెలుసుకొని అందరికీ అండగా ఉంటానని అన్నారు .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రోత్సహించి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కొనియాడారు.

# గురుకుల విద్యార్థులకు సమస్యలు లేకుండా చూడాలి



**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని తునికి గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల ,కళాశాలను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మితంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని రిజిస్టర్లు, వంటగది, బెడ్రూంలు, మరుగుదొడ్లు, డ్రైనేజీనీ, పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గురుకులాల విద్యార్థులకు ఎలాంటి సమస్య రానీయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాల శుభ్రంగా ఉంచాలని, నాణ్యతతో కూడిన వసతి భోజనం కల్పించాలన్నారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాల కళాశాలకు రావాలని, చక్కగా చదువుకోవాలని చదువు మనిషిని ఉన్నతంగా స్థాయికి నిలబెడుతుందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరి ఇంటి పైన జాతీయ జెండా ఎగరాలి



**హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఎగరవేయాలి మెదక్ ఎంపీ రఘు నందన్ రావు**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు : బిజెపి యువ మోర్చ ఆద్వర్యంలో హర్ గర్ తీరంగా కార్యక్రమంలో బాగంగా మెదక్ పట్టణంలోని జె ఎన్ రోడ్ నుండి రాందాస్ చౌరస్తా వరకు పలు కలశాల విద్యార్దులతో జాతీయ జెండాలతో మెదక్ ఎంపీ రఘు నందన్ రావు పాదయాత్ర చేపట్టారు. అనంతరం రాందాస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ హర్ గర్ తీరంగ కార్యక్రమంలో భాగంగా ఈ దేశం నాది అనే భావన రావాలనే ఉద్దేశ్యం తో ప్రతి ఇంటి మీద ఆగస్టు 15 నాడు జాతీయ జెండా ఎగరవేయాలని కోరారు. భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ అనేకమంది దేశ కోసం అమరులయ్యారు వారిని గుర్తు చేసుకోవాలని ఉద్దేశంతో మోది ఈ కార్యక్రమాన్ని చేపట్టారని స్పష్టం చేశారు. గతంలో దేశభక్తి మీద ఉపన్యాస పోటీలుపెట్టీ దేశభక్తి పెంపొందించే వారని నేడు పోటీ ప్రపంచంలో ర్యాంకుల కోసం చూస్తున్నారు తప్ప దేశాన్ని కాపాడే పౌరులుగా తీర్చిదిద్దాలన్న ఆలోచన ఎవరికి లేదన్నారు. దేశం బాగుంటే నేను బాగుంటన్న అనే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలని కోరారు. జాతీయ జెండాను గౌరవించని వారు ఈ దేశంలో ఉండాల్సిన అవసరం లేదన్నారు. అలాంటి వారిని దేశం నుంచి తరిమి కొట్టాల్సిన బాధ్యత భగత్ సింగ్ వారసులం మనం తీసుకోవాలని సూచించారు. పాఠ్యపుస్తకాలలో బాబర్, అక్బర్ బీర్బర్ గజినీల చరిత్ర చెపుతున్నారు. కని దేశ కోసం ప్రాణాలు అర్పించిన సుభాష్ చంద్రబోస్, శివాజీ మహారాజ్ లాంటి పాఠాలు చెప్పలేరు వారిని గుర్తు చేసుకోవాలనే ఉద్దేశంతో మన విద్యార్థులు చైతన్యం పర్చాలనే సంకల్పంతో మోది ఈ కార్యక్రమాన్ని చేపట్టారు చెప్పారు. నరేంద్ర మోడీ చాయ్ పై , పరీక్ష పై పంద్రాగస్టు సందర్భంగా హర్ గర్ తిరంగ ర్యాలీ పై చర్చ పెట్టిన ఇది నాది అనే భావన రావాలనే ఉద్దేశంతో తీసుకురావడం జరిగింది మన దేశంలో నూటికి 65 శాతం మంది యువకులు ఉన్నారు కాబట్టి ప్రపంచానికి చదువుకున్న విజ్ఞులను అందిస్తుంది అన్నారు. ప్రపంచాన్ని శాసించే సత్తా ఉన్న విద్యార్థులు పుట్టినటువంటి గడ్డ భారతదేశం అన్నారు. ఈ దేశంలో స్కూల్స్, కాలేజిలు యూనివర్సిటీ లేనప్పుడు ప్రపంచనికి చదువు చెప్పిన యూనివర్సిటీ నలంద యూనివర్సిటీ దానిని ప్రపంచనికి తిరిగి పున పరిశీలిన చేసుతుంది మోది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్,యువ మోర్చ జిల్లా అధ్యక్షులు సతీష్,బెండ వీణ మహిళా మోర్చ అధ్యక్షురాలు, తదితరులు పాల్గొన్నారు.



# నిధులు కేటాయించాలని మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే జిఎంఆర్ వినతి

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో నూతన రోడ్ల నిర్మాణాలు రహదారుల మరమ్మత్తుల నిమిత్తం 60 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నిధుల కేటాయింపుకు మంత్రి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు.

# రైతుల రుణమాఫీ డబ్బులు వెంటనే జమ చేయాలి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. రైతుల



రుణమాఫీ డబ్బులను జమ విషయంలో ఫిర్యాదులు వస్తే సహించేది లేదని కలెక్టర్ వల్లూరు ప్రాంతీయ అన్నారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రైతులకు వెంటనే కొత్త రుణాలను అందించాలని తెలిపారు. మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాలకు అందరికీ కూడా విరి విరిగా రుణాలు అందించాలని పేర్కొన్నారు. రుణమాఫీకి రైతు సంఘాల రుణాలకు మహిళా శక్తి పథకం కింద పంట రుణమాఫీ జమ కట్టకుండా వేరువేరు రుణాలు ఎవరు ఈ వారికి ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

# అద్భుత కళాఖండాలు సృష్టించిన విద్యార్థులు



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం అన్నారం గ్రామంలోని పుల్లారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో మంగళవారం ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఫ్రూట్స్ కటింగ్ పోటీల్లో తమ దేశభక్తిని చాటుతూ పండ్లు, కూరగాయలతో అద్భుతమైన కళాఖండాలను సృష్టించి, అబ్బురపరిచారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794